క్లుప్తంగా

వైభవంగా శ్రీదేవి, భూదేవి సమేత చెన్న కేశవస్వామి కల్యాణం



స్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బేతంచెర్ల: పట్టణంలోని పూదోట ఆశ్రమంలో లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న అఖండ విష్ణు సహస్రనామ పారాయనం ముగింపు సందర్భంగా శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆశ్రమ నిర్వాహకులు గుండాగోపాలు, రామకృష్ణయ్య, డాక్టర్ ఏవీ నరసింహులు దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత చెన్న కేశవస్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల శర్మ ఆత్యాధ్మిక ప్రసంగం చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ఈవీ సుజాత శర్మ, హుసేన్ రెడ్డి, భజన కృష్ణయ్య, నాగమోహన్, వికాస భారతి సంఘటన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న సంధ్యరాణి

డోన్ టౌన్: ప్రజలు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని మత్స్యశాఖ అధికారిణి సంధ్యరాణి, ఫుడ్ ప్రాసెసింగ్ డీఆర్పీ బషీర్ అన్నారు. పట్టణంలోని పాదుపు భవనంలో శుక్రవారం వీఓలకు 'జీవనోపాధులు.. యంత్ర ఉపయోగాలు... ఆదాయ మార్గాలు' అంశంపై అవగాహన కలిప్పించారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు కేవలం పశువులు, గొర్రెలు, కోళ్లు, అంగళ్లు, బట్టల వ్యాపారాలకు మాత్రమే రుణాలకు దరఖాస్తు చేసుకుంటున్నారని, యంత్రాల ద్వారా తయారు చేసుకునే ఆహార ఉత్పత్తులపై వీరికి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో సీసీలు రాజశేఖర్, కృష్ణమూర్తి, ఓబులేసు, రవి, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

బనగానపల్లెరూరల్: మండలంలోని యాగంటి క్షేత్రంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి హుండీలో వెసిన కానుకల లెక్కింపు ద్వారా రూ.35,93,974 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. గతేడాది డిసెంబరు 28వ తేదీ నుంచి ఇప్పటి వరకు భక్తులు వేసిన కానుకల నుంచి ఈ ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారి హరిశ్చంద్రారెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ తొటబుచ్చిరెడ్డి, అర్చకులు మహేశ్వరస్వామి పాల్గొన్నారు.

విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండండి



ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్న ఆరోగ్య సిబ్బంది

అవుకు: విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉప్పలపాడు ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ కమాల్ సాహెబ్ సూచించారు. మండల పరిధిలోని చెర్లోపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరసరాలను పరిశీలించి సూచనలు చేశారు. వర్షాకాలం ప్రారంభవుతున్న నేపథ్యంలో విష జ్వరాలు ప్రభలే ప్రమాదం ఉందని, వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని ఆయన సూచించారు.

లైన్‌మన్ పదవీ విరమణ

సంజామల: మండల పరిధిలోని కానాల లైన్‌మన్‌గా పని చేస్తున్న జిలానీ బాషా శుక్రవారం పదవీ విరమణ పొందారు. జిలానీ బాషా దంపతులను ఏడీ ఖాజావలి, ఏఈ దుర్గా శ్రీనివాసులు సన్మానించారు. కార్యక్రమంలో లైన్‌మెన్లు మహబూబ్ బాషా, శ్రీకాంత్, హుస్సేన్ సాహెబ్, నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్య స్థాపనే ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి
- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



సర్పంచ్ విద్య చేతుల మీదుగా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభింపజేస్తున్న మంత్రి బుగ్గన

డోన్ : గ్రామ స్వరాజ్య స్థాపనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలన సాగిస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని యు కొత్తపల్లెలో రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ.17.5లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ వై విద్య, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్‌తో కలిసి మంత్రి బుగ్గన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఆయా గ్రామాల ప్రజలకు అధికారులు చిత్త శుద్ధితో సేవలందించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను బాధ్యతగా అందజేయాలన్నారు.

ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి

మంత్రి కొత్తపల్లె పర్యటన సందర్భంగా పరిసర గ్రామాల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి బుగ్గనకు వినతిపత్రాలు అందజేశారు. వినతులను సంబంధిత అధికారులకు పంపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పీఏను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటరెడ్డి, సీఐ శేషయ్య, తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డీఈ రామకృష్ణారెడ్డి, ఏఈ నారాయణ, హౌసింగ్ డీఈ రాజశేఖర్, ఆర్‌అండ్‌బీ డీఈ, ఏఈ, ఎస్‌ఈలు ప్రసాద్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

కందులు, టార్పాలిన్ల పంపిణీ

మంత్రి బుగ్గన తన కొత్తపల్లె పర్యటనలో భాగంగా రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించారు. వ్యవసాయ శాఖ, వాటర్‌షెడ్‌ల ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై కందులు, వ్యవసాయ పనిముట్లు, టార్పాలిన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి, వాటర్‌షెడ్ పీఓ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతుభరోసా కేంద్రం వద్ద మొక్కలు నాటారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



మంత్రి సమక్షంలో వైఎస్ఆర్‌సిపిలో చేరిన టీడీపీ కార్యకర్తలు

డోన్ : మండలంలోని యు కొత్తపల్లె గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబాలు శుక్రవారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీని వీడి సర్పంచ్ వై. విద్య ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువా కప్పుకున్నారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో వడ్డె దస్తగిరి, పెద్దయ్య, వడ్ల శ్రీను, మాబుసా, వడ్డె రాజు, జయరామయ్య, చిన్న గోరంట్ల, లక్ష్మన్న, సురేష్, హరిజన సూరి, బోయ సుంకన్న, కురువ తిరుపాలు, రజాక్, యాసిన్, పండు, విజయ్, చిన్నహనుమంతు తదితరులు ఉన్నారు.

మంత్రికి బలిజ నేతల కృతజ్ఞతలు

- కమ్యునిటీ హాల్ నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరును హర్షిస్తూ భారీ ర్యాలీ



మంత్రి బుగ్గనను సత్కరిస్తున్న కాపు, బలిజ సంఘం నేతలు

డోన్ : కాపు, బలిజ, ఒంటరి కులస్తుల కమ్యునిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3 కోట్లు మంజూరుపై ఆ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం నుంచి మంత్రి స్వగృహం వరకు ర్యాలీ సాగింది. బుగ్గనకు కృతజ్ఞతలు తెలుపుతూ గజమాలతో సత్కరించారు.

మసీదుకు మంజూరైన స్థలం పట్టా పంపిణీ

స్థానిక ఆటో నగర్ లోని మసీదుకు మంజూరు అయిన స్థలం పట్టాను మంత్రి బుగ్గన ముస్లిం పెద్దలకు అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ చొరవతో నూరానీ మసీదుకు స్థలం మంజూరు కావడంతో మత పెద్దలు మాసూమ్ వలి,అక్బర్ తదితరులు ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సిబ్బందికి తప్పిన ప్రమాదం

బేతంచెర్ల: స్థానిక డోన్ రహదారిలోని ఓ ఫ్యాక్టరీ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఫీజు పోగా ఎల్‌సీ తీసుకొని కార్మికుడు రామన్న పోల్‌పైకి ఎక్కి పరిశీలిస్తుండగా ప్రమాదవశాత్తు ఇండక్షన్ రావడంతో కింద ఉన్న లైన్ మెన్ మస్తాన్‌పై పడ్డాడు. ఇద్దరికి గాయాలు కావడంతో ఏఈ మహబూబ్‌వలీ అక్కడికి చేరుకొని వారిని ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విద్యుత్ ఎల్‌సీ తీసుకున్నా ఇండక్షన్ ఏలా వచ్చిందనే విషయంపై విద్యుత్‌లైన్‌ను చెక్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పెను ప్రమాదం తప్పి గాయాలు కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

నాటుసారా విక్రేతల అరెస్టు

బేతంచెర్ల: మండలపరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం, గోరుమానుకొండ గ్రామాల్లో నాటుసారా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం దాడులు నిర్వహించినట్లు ఎస్‌ఐ శివ శంకర్ నాయక్, ఏఎస్‌ఐ లింగమయ్య తెలిపారు. ఆర్‌ఎస్ రంగాపురం రైల్వే స్టేషన్ వద్ద నాటు సారా విక్రయిస్తున్న గుడిసె రంగమ్మ నుంచి 15 లీటర్లు, గోరుమాను కొండ గ్రామానికి చెందిన బోయ ఎల్ల శేషయ్య నుంచి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

మసీదు స్థలాన్ని పరిరక్షించండి

ప్యాపిలి: పట్టణంలోని స్థానిక జామియా మసీదు స్థలాన్ని పరిరక్షించాలని మసీదు కమిటీ అధ్యక్షుడు మస్తాన్ ఖాన్, హాఫీజ్ మహబూబ్ ఖాన్ కోరారు. ఈ మేరకు వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం హెడ్‌కానిస్టేబుల్ మాదన్నకు ఫిర్యాదు చేశారు. జామియా మసీదుకు సంబంధించిన స్థలంలో పట్టణానికి చెందిన ఓ వ్యక్తి అక్రమ కట్టడం చేపడుతున్నట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో గఫూర్, నిజాం, షేక్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



అమ్మఒడి చెక్కును విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

బేతంచెర్ల: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంకితభావంతో కృషి చేస్తున్నారని, నాడు–నేడు, జగనన్న విద్యాకానుక, అమ్మ ఒడి పథకాలను అమలు చేస్తూ అమ్మలకు అండగా నిలుస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ సభ్యులు ముర్తుజావలీ, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ ఖాజా హుసేన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీయూపీ మెయిన్ స్కూల్లో ఎంఈఓలు సోమశేఖర్, జనార్దన్ గౌడు, హెచ్‌ఎం లక్ష్మన్ నాయక్ ఆధ్వర్యంలో అమ్మ ఒడి నాల్గొవ విడత చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్‌రెడ్డి, గూని నాగరాజు, వైస్ ఎంపీపీ రంగస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి



మాట్లాడుతున్న ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి

కోవెలకుంట్ల: గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో విద్య, వైద్యం, తాగునీరు, రెవెన్యూ, ఉపాధి హామీ, వైఎస్సార్‌క్రాంతి పథం, వ్యవసాయ, విద్యుత్ తదితర శాఖలపై చర్చ సాగింది. స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలో నిర్దేశించిన స్టేజీల్లో బస్సులు ఆపడం లేదని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. జూన్ 23వ తేదీ నుంచి ప్రారంభమైన జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ రాధిక సభ్యులను కోరారు. అన్ని అర్హతలు ఉండి సంక్షేమ పథకాలు వర్తించని కుటుంబ వివరాలను సేకరించి గ్రామ సచివాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరతను గుర్తించి ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పకుమారి, ఎంఈఓ యధోశ, ఏఓ నిరంజన్, ఏపీఓ శ్రీవిద్య, ఏపీఎం గురుస్వామి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న చలం రెడ్డి

బేతంచెర్ల: మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నామని, నగర పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా పనిచేయాలని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి సూచించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ చలం రెడ్డి అధ్యక్షతన నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా కాలనీల్లో చేపట్టే పనులు, చేసిన అభివృద్ధిని కమిషనర్ రమేష్ బాబు వివరించారు. చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను పరిష్కరించామని, ప్రాధాన్యం మేరకు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదని, తాగునీటి, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కౌన్సిలర్లు విన్నవించారు. దాదాపు రూ. 50 లక్షల అభివృద్ధి పనులకు కౌన్సిలర్లు అమోదం తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, పర్వీన్, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, మధు,షేక్ ముబీనా, వెంగమ్మ, మహేశ్వరీ, నాగజ్యోతి, శకుంతల, ఏఈ సురేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ నాయక్, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ భవనాన్ని ప్రారంభించనున్న మంత్రి బుగ్గన

డోన్: బుగ్గన మార్గ్‌లో రూ. 5.5 కోట్లతో నిర్మించిన మున్సిపల్ నూతన పరిపాలన భవనాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి శనివారం ప్రారంభించనున్నారని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శుక్రవారం వారు భవన పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జాకీర్, నంద్యాల జిల్లా వైఎస్సార్ పార్టీ విభాగం అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, కౌన్సిలర్లు సాధిక్, కాలేషా పాల్గొన్నారు.

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ

రూ. 6కోట్లతో రైల్వే శాఖా, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్మిస్తున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మానానికి శనివారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి భుమి పూజ చేయనున్నారు. పట్టణ నడి బొడ్డున కర్నూలు, నంద్యాల రైల్వే గేట్ల కింది నుంచి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించినట్లయితే ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



రూ.35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జెడ్పీ చైర్మన్ ఎర్రబోతులపాపిరెడ్డి

బనగానపల్లెరూరల్: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమాన ప్రాధాన్యత నిస్తూ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. మండలంలోని యాగంటిపల్లెలో రూ.50.95లక్షలతో నిర్మించిన సచివాలయ కార్యాలయం, రూ.21.80లక్షలతో నిర్మించిన ఆర్బీకే భవనాలతోపాటు రూ.35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లును ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి వరలక్ష్మీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు బండి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలో వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాలు పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఎవరి సిఫారుస్సులేకుండానే వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి ఎక్కడ జరిగిందంటున్న టీడీపీ నాయకులకు బనగానపల్లె పట్టణంలో రూ.22 కోట్లతో నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రితో పాటు కోవెలకుంట్ల, బనగానపల్లె పట్టణాల్లో జరుగుతున్న రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులు కనిపించడంలేదా అని నిలదీశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మారంలక్ష్మీదేవి, పారిశ్రామికవేత్తలు దొనపాటి యాగంటిరెడ్డి, కంకర రామచంద్రరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు యామచిన్నపుల్లారెడ్డి, వై సుధాకర్‌రెడ్డి, ఎస్ కళాధర్‌రెడ్డి, బి.శివ శంకర్‌రెడ్డి, ఎస్ కృష్ణ మోహన్‌రెడ్డి,ప్రసాదరెడ్డి, బండి ప్రతాప్‌రెడ్డి,బి నాగేశ్వరరెడ్డి, బోయ వెంకట రాముడు, మారంఈశ్వరయ్య, మన్మదుడు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం వైఎస్ జగన్‌తోనే సాధ్యం :

జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. గత టీడీపీ పాలనలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు మండల కేంద్రాల చుట్టూ తిరిగేవారని, పింఛన్ల కోసం రోజుల తరబడి నిరీక్షించాల్సి దుస్థితి ఉండేదన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో నేరుగా ఇళ్ల వద్దకే సేవలు అందుతున్నాయని, సంక్షేమ ఫలాలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయని గుర్తు చేశారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని కోరారు.

ఎస్పీ కృష్ణకాంత్‌ను కలిసిన ఎమ్మెల్యే కాటసాని



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లెరూరల్: కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీకి ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే కాటసాని రాక

సంజామల: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరవుతారని వైఎస్సార్‌సీపీ అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు అధికారులు పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యలు వివరించి పరిష్కరించుకోవాలని సూచించారు.

నందిపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని నందిపాడు సచివాలయ పరిధిలో శనివారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరై ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతారన్నారు. ముందుగా గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయాలన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

నేటి నుంచి జగనన్న సురక్ష

డోన్ టౌన్ : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత ఉండి పొందని వారిని గుర్తించేందుకు శనివారం నుంచి గ్రామాల్లో రెండు బృందాలు పర్యటించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. జూలై 1వ తేది నుంచి25వ తేదివరకు ఎంపీడీఓ ఒక బృందంగా, తహసీల్దార్ మరోక బృందంగా ఏర్పడి ప్రతి రోజు రెండు పంచాయితీల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు,సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులను గుర్తించడంతో పాటు ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం ఫారాలు అందించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. శనివారం ఎద్దుపెంట,చనుగొండ్లలో జగనన్న సురక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జగనన్న సురక్షను సక్రమంగా నిర్వహించాలి

సంజామల: మండల కేంద్రంలో శనివారం నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్ శివ, బనగానపల్లె స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సచివాల సిబ్బందిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి అధికారి అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జునరావు ఎంపీడీఓ నాగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపు వివరాలు ఇలా...

ప్రజల సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా సంజామల మండలంలో 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ నాగ కుమార్ అన్నారు. క్యాంపుల వివరాలు.. జులై 1న సంజామల, 4న ఆకుమల్ల, 6న నొస్సం, 11న కమలపూరి, 13న లింగందిన్నె, 15న పేరుసోమల, 18న అల్వకొండ, 20నముదిగేడు, 22న గిద్దలూరు, 25న ముక్కమల్ల, 27వ తేదీన కానాల గ్రామాలలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాని సూచించారు.

ఉచితంగా 11 రకాల సేవలు

కొలిమిగుండ్ల: ప్రజలకు పక్కాగా ప్రభుత్వ సేవలు అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అర్హులైన ఏఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ,సేవలు అందలేదనే పరిస్థితి ఉండరాదనే లక్ష్యంతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి సురక్ష గురించి వివరించి ప్రజా సమస్యలు నమోదు చేసుకున్నారు. జూలై 1వ తేదీ శనివారం నుంచి జగనన్న సురక్ష క్యాంపులు ప్రారంభించనున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రజలకు 11 రకాల సేవలు ఉచితంగా అందించనున్నారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

బనగానపల్లె రూరల్ : ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ధ్యానం చేయడం వలన మనసిక ఒత్తిడి అధిగమించవచ్చునని డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నందవరం వీరబ్రహ్మేంద్రర పిరమిడ్ ధ్యాన మండలి కేంద్రం ఆధ్వర్యంలో ధ్యాన శిక్షణపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రామకృష్ణ, సూర్యనారాయణ రెడ్డి, నాగతిమ్మయ్య,నారాయణ, ఐక్యు ఏసీ కో ఆర్డినేటర్ బడేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

బీమా వర్తించని రైతులు వివరాలు అందజేయాలి

కోవెలకుంట్ల: 2022 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల బీమా వర్తించని రైతులు వివరాలు అందజేయాలని ఇన్‌చార్జ్ ఏడీఏ నిరంజన్ సూచించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటకోత ప్రయోగాలు, దిగుబడి ఆధారిత, వాతావరణ బీమా వర్తించిన రైతుల జాబితాను రైతు భరోసా కేంద్రాల్లో డిస్‌ప్లే చేశామన్నారు. పంటనష్టం జరిగి జాబితాలో పేర్లు లేని రైతులు జూలై 4వ తేదీలోపు వివరాలు తెలియజేయాలని పేర్కొన్నారు.

479 మంది రైతులకు లబ్ధి

అవుకు:గతేడాది ఖరీఫ్ సీజన్‌లో దిగుబడులు సరిగారాని 479 మంది రైతులకు ప్రభుత్వం లబ్ధిని చేకూర్చిందని ఏఓ అబ్దుల్ హక్ శుక్రవారం తెలిపారు. అవుకు మండలంలో 802.8 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించామన్నారు.నష్టపోయిన రైతులకు వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం కింద అవుకు మండలానికి రూ.77.70లక్షలను ప్రభుత్వం విడుదల చేసిందని ఏఓ తెలిపారు.

బేతంచెర్ల: మండలంలో సాగు చేసిన వేరుశనగ, పత్తి, ఉల్లి పంటలకు సంబంధించి 2022 సంవత్సరానికి ఖరీఫ్ పంటల బీమా మంజూరైనట్లు ఏఓ కిరణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. వాతావరణ బీమా కింద వేరు శనగ పంటకు 473 మంది రైతులకు రూ. 39,88,373 లక్షలు, ప్రధాన మంత్రి పసల్ బీమా కింద ఉల్లి , పత్తి పంట నీటి ఆధారంగా రూ.1,67,11,276 కోట్లు మంజూరైనట్లు ఏఓ వెల్లడించారు. ఆయా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రైతుల జాబితాను ప్రదర్శగా ఉంచినట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : దేవనకొండ మండలం నునుసురాళ్ల 220 కేవీ సబ్ స్టేషన్‌లోని 33 కేవీ అలంకొండ ఫీడర్ కింద మరమ్మతుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్యాల, యు.కొత్తపల్లె సబ్ స్టేషన్ల పరిధిలోని చనుగొండ్ల, ఎద్దుపెంట, యాపదిన్నే, బి.రామదుర్గం, మల్యాల, సీసీంగుంతల, యు.కొత్తపల్లె,ఉంగరానిగుండ్ల గ్రామాలకు మధ్యాహ్నం 2 నుంచి సాయత్రం 6గంటల వరకు కరెంటు ఉండదన్నారు. వ్యవసాయానికి త్రీఫేస్ కరెంటు ఉదయం 5గంటల నుంచి సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.